క్లుప్తంగా

విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యం



నెల్లూరు(బృందావనం): విశ్వబ్రాహ్మణులు వంటి చేతివృత్తులపై ఆధారపడిన ఓబీసీ వర్గాల సంపూర్ణ సంక్షేమమే తమ పార్టీ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన నెల్లూరు సిటీ విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ భవనానికి తన ఎంపీ నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విజయసాయిరెడ్డిని విశ్వబ్రాహ్మణులు సత్కరించారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్, ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ, కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రీరామకథా తరంగిణి సప్తాహం



నెల్లూరు(బృందావనం): పద్యసారస్వత పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రేబాలవారివీధిలోని పీటీజీ రాజ్ టవర్స్‌లో నిర్వహిస్తున్న శ్రీరామ కథా తరంగిణి సప్తాహంలో భాగంగా నాల్గో రోజు ఆదివారం కిష్కింధకాండంపై రామానుజాచార్యులు ఉపన్యసించారు. సీతామాత అన్వేషణలో శ్రీరామలక్ష్మణులు పంపా సరోవరం చేరడం, హనుమంతుని ఆగమనం, సుగ్రీవమైత్రి, వాలీ సంహారం, సీతామాత అన్వేషణకై ప్రణాళిక, తదితర విషయాలను ప్రవచించారు. అనంతరం రామానుజాచార్యులను పద్యసారస్వత పరిషత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోలవరపు లక్ష్మీనరసింహారావు, చీమకుర్తి వెంకటేశ్వరరావు సత్కరించారు.

ఆదాలకు మద్దతుగా ఇంటింటా ప్రచారం



నెల్లూరు సిటీ: వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా కుమార్తె హిమబిందు 30వ డివిజన్‌లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నగర మహిళాధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీసునంద, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, 30వ డివిజన్ కార్పొరేటర్ ప్రసాద్‌రావు, నాయకులు సూరిబాబు, నారాయణరెడ్డి, జనార్దన్, రామయ్య, సురేష్, కోటేశ్వరరావు, సారధి, రాజేష్ పాల్గొన్నారు.

ఆదాలను దీవించండి

వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా 34వ డివిజన్‌లో ఏపీఆర్ ఆర్మీ ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించింది. స్థానిక కార్పొరేటర్ రియాజ్, నెల్లూరు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ అనితారెడ్డి, వైవీరెడ్డి, శ్రీధర్, అల్లా భక్షు, నరసింహారెడ్డి, షబీర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు అభివృద్ధికి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని నేహారెడ్డి కోరారు. ఆదివారం ఆమె తన తండ్రి, వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి మద్దతుగా నగరంలోని 4వ డివిజన్ పరిధిలోని జాకీర్‌హుస్సేన్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట తల్లి సునందరెడ్డి, 4వ డివిజన్ కార్పొరేటర్ పోలంరెడ్డి ప్రత్యూష, డివిజన్ ఇన్‌చార్జి పోలంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా మహిళాధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, నాయకులు మజీద్, సందాని, రాజా, అశ్వత్థామ, మహిళా నేతలు కర్తం జ్యోతి, హిమబిందు, పద్మావతి పాల్గొన్నారు.

గిరిజన బిడ్డను ఆదరించండి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): కోవూరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గిరిజన బిడ్డ అయిన తనను ఆదరించాలని యానాదుల సంక్షేమ సంఘ రాష్ట్రాధ్యక్షుడు కేసీ పెంచలయ్య కోరారు. నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 25న తాను నామినేషన్ వేస్తున్నానని, గిరిజన, దళితులు పెద్దసంఖ్యలో వచ్చి తనను ఆశీర్వదించాలని కోరారు. సంఘ చైర్మన్ రాపూరు కృష్ణయ్య, జిల్లా అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.

అంబేడ్కర్ గొప్ప దార్శనికుడు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి కాకాణి



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీ ఆదాల



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న మేయర్ స్రవంతి



పొదలకూరురోడ్డు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



ఎస్‌బీఐ బ్యాంకులో రక్తదాన శిబిరం



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

నెల్లూరు(క్రైమ్): రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడు అని ఏఎస్పీ సీహెచ్ సౌజన్య కొనియాడారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఏఎస్పీతో పాటు పలువురు పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. వెల్ఫేర్ ఆర్ఐ అంకమరావు, ఎలెక్షన్ సెల్ ఎస్సై సుబ్బారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని రైల్వే ఫీడర్స్‌రోడ్డులోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి వీ శ్రీనివాసరెడ్డి, సహాయ అధికారి వేణుగోపాల్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ కృషి

నెల్లూరు(బారకాసు) : దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అని నగర మేయర్ పొట్లూరి స్రవంతిజయవర్ధన్ పేర్కొన్నారు. నగరంలోని వీఆర్సీ కూడలితో పాటు కార్పొరేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహాలకు మేయర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు.

నెల్లూరు(మినీబైపాస్): ఏకేనగర్ పోస్టాఫీసులోని అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ పోస్టల్ అసోసియేషన్ జిల్లా నాయకుడు వేమయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ పోస్టల్ అసోసియేషన్ నాయకులు ఉంద్రాళ్ల ప్రసాద్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, మస్తానయ్య, సురేంద్ర, రూపేష్, బాలాజీ, ధనుష్ పాల్గొన్నారు.

నెల్లూరు (లీగల్): జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖరరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్యయాదవ్, మాజీ ఏపీపీలు కుడుముల రవికుమార్, భానురామన్, సీనియర్ న్యాయవాదులు జల్లి పద్మాకర్, ఫణి రత్నం, బాలసుబ్రమణ్యం, దాసరి రాజేంద్రప్రసాద్, చదలవాడ రాజేష్, జీవీ నర్సయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(అర్బన్): భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం అన్నారు. పొదలకూరురోడ్డు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. డీఈఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

• మాగుంటలేఅవుట్‌లోని యూటీఎఫ్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ, నాయకులు మురళీధర్, శ్రీదేవి, మధుసూదన్, ఈవీ నారాయణ, బాలరాఘవయ్య పాల్గొన్నారు.

• రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మద్రాస్‌బస్టాండ్ వద్ద ఉన్న ఎమ్మెస్సార్ స్పాస్టిక్ సెంటర్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ మస్తానయ్య, కోకన్వీనర్ బలరామయ్యనాయుడు, ప్రిన్సిపల్ గురునాథరావు, వైస్‌ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి, ఫిజియోథెరపిస్ట్ అక్తర్ పాల్గొన్నారు.

• డైకస్‌రోడ్డులోని రూడ్స్ కార్యాలయంలో సీపీ అండ్ పీహెచ్‌పీ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ యునైటెడ్ ఫోరం రాష్ట్రాధ్యక్షుడు సుబ్బారావు, పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, గౌరవాధ్యక్షుడు అనుమల జయప్రకాష్, రూడ్స్ చైర్మన్ రసూల్ పాల్గొన్నారు.

• స్టోన్‌హౌస్‌పేటలోని కేవీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సురేష్‌బాబు, అధ్యాపకులు పులి చెంచయ్య, ఎన్ఎస్ఎస్–2 అధికారి రమణారెడ్డి, గోపాల్‌రెడ్డి, సంజీవ్‌బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

• బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) ఆధ్వర్యంలో దర్గామిట్టలోని క్రాంతినగర్ మున్సిపల్ పాఠశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సర్వశిక్ష అభియాన్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్‌కుమార్, జీజీహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం, ఇండియన్ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు కన్వీనర్ అజయ్‌బాబు ముఖ్యఅతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తొలుత అంబేడ్కర్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మణి పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): పడారుపల్లి దివ్యాంగుల కాలనీలో క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. వితపు సీతమ్మ సౌజన్యంతో పండ్లు, బిస్కెట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి 23వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, 23వ డివిజన్ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పాతపాటి పుల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, పీ రాజ్యలక్ష్మి, మాధవి, సునీత తదితరులు పూలమాల వేసి నివాళర్పించారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

నెల్లూరు(వేదాయపాళెం): బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా బీసీ సంక్షేమ, సాధికారత అధికారి వై వెంకటయ్య కొనియాడారు. బీవీనగర్‌లోని బీసీ సంక్షేమ బాలికల వసతి గృహంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మిషన్ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. బీసీ హాస్టల్, బాలసదన్ విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మిషన్ జిల్లా శాఖ చైర్మన్ తిరువళ్లూరు, వర్కింగ్ చైర్మన్ వైకుంఠం రామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి తాటి పవన్‌కుమార్, మహిళా ప్రాంగణం మేనేజర్ మాధవి, జిల్లా బాలల సంరక్షణాధికారి సురేష్, బాలసదన్ సిబ్బంది సమత, బీసీ బాలికల వసతిగృహ సంరక్షకురాలు కాయల మమత, కెనరాబ్యాంకు మేనేజర్ శ్రీనివాసన్, సుస్మిత, చెన్నమ్మ, సుజాత, విశ్వనాథ్, వంశీకృష్ణ, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

• వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నేతలు తాటిపర్తి రఘు, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

• కొండాయపాళెం గేటు సెంటర్‌లోని అంబేడ్కర్ భవన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మాలమహానాడు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ, జిల్లా కార్యదర్శి ఏలూరు భరత్, నావూరు శైలేంద్రబాబు, మల్లికార్జున, శాంతి పాల్గొన్నారు.

•అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో నెల్లూరు టౌన్ బ్రాంచ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. 75 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎస్‌బీఐ నెల్లూరు రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏజీఎం లక్ష్మి, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు కన్వీనర్ అజయ్‌బాబు, అసోసియేషన్ ప్రతినిధులు భరత్, యశ్వంత్, నరేంద్ర, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

• రామకోటయ్య భవన్‌లోని ఎస్టీయూ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పూలమాల వేసి నివాలర్పించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్‌బాబు, రాజమోహన్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డీవీ సుబ్బరాజు, ఎస్ రమేష్‌బాబు, సభ్యులు డాక్టర్ అంకిరెడ్డి, పీ రవిచంద్ర, రాఘవేంద్రశెట్టి తదితరులు పాల్గొన్నారు.

•జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఇరిగేషన్ ఎస్ఈ పీ కృష్ణమోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు. డీఎస్ఈ శరత్, డీఈఈలు ఆర్ హరీష్‌కుమార్, డీ శ్రీకాంత్, రామచంద్రయ్య, రవి, విజయకుమార్ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లా సహకారశాఖ అధికారి (డీసీఓ) కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ ఆడిట్ అధికారి తిరుపతయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీలత, ఉమామహేశ్వరి, మోహన్‌రావు, ప్రభాకర్‌రావు, సహకారశాఖ విద్యాధికారి గోగుల శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

• వీఆర్సీసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్రాధ్యక్షుడు కనకట్ల రఘురాంముదిరాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వెంకటకృష్ణయ్య, రమణయ్యగౌడ్, రఘురామయ్యనాయుడు, బలరామయ్య, సాయిరాం, వెంకయ్య, పవన్, శేషయ్య, తదితరులు, పాల్గొన్నారు.

• 54వ డివిజన్‌లోని జగనన్నభవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు జమీర్‌అహ్మద్, జెస్సీ, ఖయ్యూం, అన్వర్, జాకీర్, అస్లాం, శోభన్, ప్రసాద్, సనావుల్లా, ఖాజా, గౌస్‌బాషా, తదితరులు, పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు మంత్రి కాకాణి నివాళి

నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నగరంలోని డైకాస్‌రోడ్డులోని తన క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని మంత్రి పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో..

మాగుంటలేఅవుట్‌లోని జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. పార్టీ జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు కుడుముల రవి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, సురేష్, రావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

నెల్లూరు సిటీ: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మినీబైపాస్‌లోని తన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆదాల పూలమాల వేసి నివాళులర్పించారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆదాల కుమార్తె హిమబిందు, నాయకులు పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్‌రెడ్డి, ఒట్టూరు సుధాకర్‌యాదవ్, వేలూరు శ్రీధర్‌రెడ్డి, గునపాటి రమేష్‌రెడ్డి, అన్నంగి రమణయ్యయాదవ్, పాశం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఏపీ చేతివృత్తుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వీఆర్సీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ భాస్కరయ్య, వెంకటేశ్వర్లు, తిరుపాలు, హర్షవర్ధన్, సురేంద్ర, తదితరులు, పాల్గొన్నారు.

• వీఆర్సీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు శ్రీకాంత్, జగదీష్, సురేంద్ర, తదితరులు, పాల్గొన్నారు.



ఏకేనగర్ పోస్టాఫీసులో..



జిల్లా అగ్నిమాపక కార్యాలయంలో..



జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో..



అంబేడ్కర్ మిషన్ ఆధ్వర్యంలో..



డీసీఓ కార్యాలయంలో..



ఏపీ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో..



52వ డివిజన్‌లోని జగనన్నభవన్‌లో..



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఏఎస్పీ సౌజన్య



వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



యూటీఎఫ్ కార్యాలయంలో..



బీటీఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఐఆర్‌సీఎస్ స్పాస్టిక్ కేంద్రంలో..



కేవీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో...



రూడ్స్ సంస్థ కార్యాలయంలో..

సీఎం జగన్‌పై దాడి హేయం



53వ డివిజన్‌లో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



54వ డివిజన్‌లో మౌనప్రదర్శన చేపడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి సమీర్‌ఖాన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్)/నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): విజయవాడలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ మూకలు రాయితో దాడికి పాల్పడడాన్ని ఖండిస్తూ నగరంలోని 53, 54 డివిజన్‌లకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నిరసన ప్రదర్శనలు చేపట్టారు. 53వ డివిజన్‌లోని పార్టీ కార్యాలయం నుంచి వెంకటేశ్వరపురం సెంటర్ వరకు వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. పార్టీ నాయకులు వెంగళ్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, లక్ష్మీనారాయణ, బాలు, కళ్యాణ్, చంద్ర, ఏసోబు, నిర్మల, విమల తదితరులు పాల్గొన్నారు.

• 54వ డివిజన్‌లో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జమీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి మౌనప్రదర్శన చేపట్టారు. పార్టీ నాయకులు ఖయ్యూం, అన్వర్, జెస్సీ, జాకీర్, అస్లం, శోభన్, గౌస్‌బాషా, ఖాజా, మున్నా, చోటు, రఫీ, సాధిక్, సనావుల్లా, ప్రశాంత్. తదితరులు,పాల్గొన్నారు. అలాగే జనార్దన్‌రెడ్డి కాలనీలో కార్పొరేటర్ సఫియా ముజీర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి మౌనప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సుయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక టీడీపీ మూకలు రాళ్ల దాడికి పాల్పడడం హేయమైన చర్యని పేర్కొన్నారు.


ప్రజాదరణను చూసి ఓర్వలేక టీడీపీ కుట్రలు

నెల్లూరు(దర్గామిట్ట): సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక టీడీపీ కుట్రలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సమీర్‌ఖాన్ ఆరోపించారు. మాగుంటలేఅవుట్‌లోని జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిటి కామరాజుతో కలిసి ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్యా రాజకీయాలు చేయడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. గతంలో వైఎస్ జగన్‌పై కోడి కత్తితో, కేంద్రమంత్రి అమిత్‌షాపైన టీడీపీ మూకలతో, తాజాగా విజయవాడలో సీఎంపై దాడికి పాల్పడడం టీడీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా రాష్ట్ర ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న జగనన్న విజయం ఖాయమన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కుడుముల రవి, మురళీధర్‌రెడ్డి, సురేష్, రావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి

నెల్లూరు(బృందావనం): విజయవాడలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి జరిగిన రాళ్ల దాడి హేయమైన చర్య అని, అది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని నెల్లూరు బాప్టిస్టు మినిస్ట్రీస్ ఫౌండర్, ప్రెసిడెంట్, రెవరెండ్ రాజశేఖర్ దాసరి ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. రాజకీయాల్లో ఇటువంటి ఘటనలు సరికాదన్నారు. భౌతిక దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంపై దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు.

దిగజారుడు రాజకీయాలు తగవు



మాట్లాడుతున్న మురళీధర్‌రెడ్డి

నెల్లూరు (లీగల్): సీఎం వైఎస్ జగన్‌పై రాళ్ల దాడి హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు వై మురళీధర్‌రెడ్డి ఖండించారు. ఆదివారం ఆయన నగరంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక టీడీపీ మూకలు రాళ్ల దాడికి దిగడం దారుణమన్నారు. సీఎం జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక దిగజారి దాడులకు పాల్పడడం తగదన్నారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన



పార్టీలో 24వ డివిజన్ వారితో ఆదాల



పార్టీలో చేరిన 31వ డివిజన్ వారితో ఆదాల

• వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా 28వ డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారన్నారు. సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన ప్రతిఒక్కరూ వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తనను ఆశీర్వదిస్తే జెడ్పీ కాలనీలోని పార్కు అభివృద్ధిని తొలి కార్యక్రమంగా చేపడుతానన్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలోని తేడాను ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ స్రవంతి, పార్టీ నగరాధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, కోటేశ్వరరెడ్డి, సుధీర్ కుమార్‌రెడ్డి, మల్లు సుధాకర్‌రెడ్డి, 28వ డివిజన్ ఇన్‌చార్జి మదన్‌మోహన్‌రెడ్డి, భార్గవిరెడ్డి, హరితరెడ్డి, సురేష్‌రెడ్డి, శ్రీధర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

• 31వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి నగరంలోని తన కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో షేక్ మస్తాన్, సయ్యద్ సలీం, షేక్ మహ్మద్ షఫీ, గమళ్ల మణి, దయాకర్, హరి, రామయ్య, చిరంజీవి, బాబు, గమళ్ల సుబ్రహ్మణ్యం, మేకల వేణు, మనోజ్ ఉన్నారు. వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్రాధ్యక్షుడు మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, 31వ డివిజన్ ఇన్‌చార్జులు అయిరెడ్డి సుబ్బారెడ్డి, బోయిళ్ల ఆదిరెడ్డి, నాయకులు ఏకొల్లు విజయరామిరెడ్డి, చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, అక్కి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

• 24వ డివిజన్ ఇందిరమ్మకాలనీకి చెందిన 100 కుటుంబాలు, కల్లూరుపల్లికి చెందిన 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి నగరంలోని తన కార్యాలయంలో ఆదాల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, పాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి, ఉడతా మురళియాదవ్, అన్నపరెడ్డి శేఖర్, అన్నపురెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.